
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
సోమవారం ● 28 ఆగస్టు 2017



16

● యాదాద్రికి పోటెత్తిన భక్తులు



యాదాద్రి ఆలయ క్యూలైన్లలో భక్తుల రద్దీ, ఇన్‌సెట్లో స్వామివారు


స్వాతి జన్మ నక్షత్రానికి తోడు వారాంతం కావడంతో ఆదివారం యాదాద్రి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. లక్ష్మీనరసింహ స్వామి నిత్య కల్యాణం, అష్టోత్తర పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి ధర్మదర్శనానికి మూడు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు.

వివరాలు 16 లో...

బాల్యంపై.. భారం

ఇంగ్లీషు చదువుపై వ్యామోహమో... కార్పొరేట్ చదువు అందుకోవాలన్నా తాపత్రయమో... కారణమేదైనా కావచ్చు... గ్రామీణ ప్రాంతాల విద్యార్థులపై మాత్రం ప్రయాణ భారం పడుతోంది. తమ గ్రామం నుంచి రోజూ సుమారు 20 కి.మీల మేర ప్రయాణించి పాఠశాలకు చేరుకోవాల్సి వస్తోంది. రోడ్లు కూడా గుంతలమయమవడంతో పిల్లల ఒళ్లు హూనమై బాగా అలసిపోతున్నారు. ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకోవాల్సిన విద్యార్థులు రోజూ ఇలా ఒత్తిడికి గురవుతుండడంతో వారి ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. వీటికితోడు నిత్యం ప్రయాణంతో కాలుష్యం బారిన పడి అనారోగ్యాలకు గురవుతున్నారు.







- చదువుల పేరుతో కిలో మీటర్ల కొద్దీ ప్రయాణం
- కార్పొరేట్ విద్య కోసం తల్లిదండ్రుల పరుగులు
- పట్టని పిల్లల ఆరోగ్యం
- ఎదుగుదలపై ప్రభావం

వివరాలు స్ప్రెడ్‌లో...



మాయగాళ్లు.. మందులోళ్లు...

- ● మందుల కంపెనీలు, వైద్యులు, అమ్మకందారుల కుమ్మక్కు
- ● బ్రాండెడ్ పేరుతో జనరిక్ ఔషధాల విక్రయం
- ● అవసరం లేని మందులు రాసి సీజన్‌లో రూ.2లక్షలు బహుమతిగా పొందిన ఓ వైద్యుడు

6లో...

జాతీయ త్రోబాల్ జట్టుకు భువనగిరి వాసి ఎంపిక

6

కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

6



ఓవర్ హెడ్ సొరంగ మార్గం వద్దకు నిర్మించిన గ్రావెల్ కాల్వ

పరిహారంపై మల్లగుల్లాలు

- కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణలో అధికార బృందం
- రెండు గ్రామాల రైతులు అంగీకారం
- మార్కెట్ ధర చెల్లించాలని రైతుల డిమాండ్
- రైతులను ఒప్పించే పనిలో అధికారులు

చౌటుప్పల్ టౌన్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అవసరమైన భూమిని సర్వే చేసిన అధికారులు పరిహారం ఖరారులో నిమగ్నమయ్యారు. రైతులతో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. భూములివ్వడానికి రెండు గ్రామాల రైతులు అంగీకరించగా సంగెం రైతులు మాత్రం ససేమిరా అంటున్నారు.

స్ప్రెడ్‌లో...

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



- Cinepride లక్ష్మీకళ సినిప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
- Multiplex విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
- మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- PVR ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
- PVR సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
- Cinemas Ameerpet బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
- INOX జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
- SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FORUM MALL - 2.00PM	ASIAN - 10.40, 1.40,7.25PM	11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	ASIAN - 10.40, 4.30,10.25PM
ASIAN - 4.40PM	MULTIPLEX - 10.15PM	SVC - 4.30,10.25
ASIAN - 1.40,7.30	GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM	- 12.10, 3.15,6.25,9.40
ASIAN RADHIKA - 7.40PM		

- శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
- వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కోంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	- వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రెడ్‌క్రాస్ సొసైటీకి 3న
జిల్లా కార్యవర్గం ఎన్నికలు

మోత్కూరు: స్వచ్ఛంద సేవా సంస్థ రెడ్‌క్రాస్ జిల్లా సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నికల్లో తొలిసారి పోటీ ఏర్పడింది. జిల్లాల పునర్విభజన జరిగిన నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి యాదాద్రిభువనగిరి, సూర్యాపేట నూతన జిల్లాలుగా ఏర్పడటంతో రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు ఏ జిల్లాలోని వారు ఆ జిల్లాలోనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు అందిండమే లక్ష్యం కావడంతో పెద్దగా పోటీ పడటమనేది జరగదు. గతంలో ఉమ్మడి జిల్లాలో పోటీ ఏర్పడినా డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలకు మాత్రమే పోటీ ఏర్పడి ఎన్నికలు నిర్వహించారు.

జిల్లాలో 435 మంది సభ్యులు...

నూతనంగా ఏర్పడిన యాదాద్రిభువనగిరి జిల్లాలోని రెడ్‌క్రాస్ సంస్థలో 435 మంది సభ్యులు ఉన్నారు. జిల్లాకు 15 మంది డైరెక్టర్ స్థానాలు ఉండగా 18 మంది పోటీ పడుతున్నారు. దీంతో ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనెల 31న కలెక్టరేట్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశం, అనంతరం డైరెక్టర్ల ఎన్నిక జరగనుంది. ఈ నేథప్యంతో డైరెక్టర్లుగా పోటీ చేసిన వారు 15 మందితో ప్యానల్ తయారు చేసి గెలిపించమని కోరుతూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులు సంస్థ సభ్యులకు ఫోన్లు చేయడం, మెసేజ్‌లు పంపడం, స్వయంగా ఓటు వేయమని అర్థించడం జరుగుతోంది.

పోటీలో ఉన్న డైరెక్టర్లు...

జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ కార్యవర్గానికి 15 మంది డైరెక్టర్ స్థానాలు ఉండగా డాక్టర్ జి.లక్ష్మీనర్సిహారెడ్డి, ఆర్.వీరారెడ్డి, చింతల సత్యనారాయణరెడ్డి, పసల మరియన్న, ఎం.రాజిరెడ్డి, పి.కష్ణ, జి.ప్రకాష్, వి.పురుషోత్తంరెడ్డి, డి.అంజయ్య, కె.వెంకటేశం, ఎండి.ఖలీల్, కె.నర్సింహాచారి, కె.బాలకృష్ణారెడ్డి, గోవిందు థెరిస్సా, డి.నవీన్‌కుమార్, డి.సురేష్‌గౌడ్, జి.భిక్షమయ్య, టి.నరేందర్ 18 మంది పోటీలో ఉన్నారు. వీరిలోంచి 15 మంది డైరెక్టర్లును ఎన్నుకున్న తర్వాత వారు చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారిని ఎన్నుకుంటారు.

సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

మోత్కూరు: సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని మోత్కూరు సర్పంచ్ బయ్యాని పిచ్చయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రథమ మహాసభ వాల్ పోస్టర్ విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా సమాచారం పొందే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షుడు ఎండి.సమీర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం జరగనున్న అవగాహన సదస్సు, రాష్ట్రస్థాయి ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వికాస సమితి ఉపాధ్యక్షుడు డి.సోమలింగాచారి, ప్రధానకార్యదర్శి కారుపోతుల వెంకన్న, సహాయ కార్యదర్శి గుండు శ్రీను, ప్రచార కార్యదర్శి కె.నరేందర్‌రెడ్డి, నల్ల మధు, డి.సతీష్ పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

అడ్డగూడూరు: ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకుడు పంగ రవి కోరారు. ఆదివారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవాప్తంగా 120 శాఖల్లో లక్ష ఏడు వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగ రంగాన్ని పెంచిపోషిస్తుందని విమర్శించారు. నోముల నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పీవైఎల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోడ ప్రశాంత్, కార్యదర్శిగా బెల్లి మత్స్యగిరి, ఉపాధ్యక్షుడిగా శ్రీను, సహాయకార్యదర్శిగా కందుకూరి నరేష్, కోశాధికారిగా నోముల నవీన్‌తో పాటు మరో 11మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెంకు చెందిన ఆకవరం చంద్రకళకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.16 వేల చెక్కును ఆదివారం మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర్ల నర్సయ్య, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎలుగు సోమయ్య, సత్తయ్య, బండి వెంకటేష్, గుండు యాదయ్య, రహీం తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో నాట్లేసి నిరసన..

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో జమ్మిచెట్టు కాలనీలోని వీధులు చిరు జల్లులకే బురదమయం అవుతుండడంతో ఆదివారం ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య ఆధ్వర్యంలో మహిళలు ఓ వీధిలో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ దత్తత తీసుకున్నప్పటికీ గ్రామంలోని కొన్ని వీధులను అధికార పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలోని వీధులు చిరు జల్లులకే బురదమయమవుతున్నాయని, దీంతో నడవలేకపోతున్నామని, దోమలు పెరిగి వ్యాధుల భారినపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జమ్మిచెట్టు కాలనీలో సీసీ రోడ్డు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



దత్తప్పగూడెంలోని జమ్మిచెట్టు కాలనీలో నాట్లేసి నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

అభివృద్ధిని చూసి ఓర్వలేక..

ఎమ్మెల్యే దత్తత తీసుకున్న దత్తప్పగూడెం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎంపీటీసీ సభ్యురాలు ఎలుగు పార్వతమ్మ, ఆమె భర్త యాదయ్య రాజకీయ లబ్ధి కోసం అధికార పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆ గ్రామ టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుగు సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.సాజిద్ విమర్శించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్, టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సహకారంతో గ్రామంలో రూ.60లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఎంపీటీసీ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అన్ని బజార్లు ఒకేసారి సీసీ అవుతాయా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. వారి వెంట మండల యువజన విభాగం అధ్యక్షుడు బండి వెంకటేష్, నాయకులు మామిడి వెంకటేష్, గుండు యాదయ్య, ఎలుగు సత్తయ్య, లింగమల్లు, ఉదయ్ కుమార్‌రెడ్డి, పరశురాములు, మహేష్ ఉన్నారు.

కోలాట బృందానికి చీరెల పంపిణీ

అడ్డగూడూరు: మండలంలోని మానాయకుంట గ్రామంలోని లక్ష్మీనర్సింహా స్వామి మహిళా కోలాట బృందానికి ఆదివారం రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ చీరెలు పంపిణీ చేస్తుందన్నారు. టీవీల సంస్కృతి ఉన్న ఈ రోజుల్లో మహిళలు కోలాటం నేర్చుకుని పాతకాలం రోజులు గుర్తుండేలా తెలంగాణ ఆట, పాటలు పాడటం సంతోషదాయకమన్నారు. రైతాంగానికి సంవత్సరానికి రూ.8వేలు ఇచ్చే భాగంలోనే ప్రభుత్వం భూసర్వే చేస్తుందని, అందుకు రైతులు సహకరించాలన్నారు. అనంతరం యంగ్ రెబల్‌స్టార్ యూత్ ఏర్పాటు చేసిన గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడారి సైదులు, మందుల విజయకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు మాదాని ఆంథోని, సీనియర్ నాయకులు కూరాకుల యాదగిరి, మందుల కృష్ణ, నిమ్మనగోటి జోజి, చుక్క యాదగిరి, మద్ది వెంకన్న, కడారి సత్యం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



చీరెలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సామేల్

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న విద్య

వలిగొండ: ఉరి వేసుకొని డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మండలంలోని ముద్దాపరం గ్రామ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముద్దాపరం గ్రామం పల్లెర్ల స్టేజీ సమీపంలో ఉన్న ఇంజమూరి శ్రీనివాస్, నర్సమ్మ కుమార్తె విద్య(18) మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. కాగా ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి తలుపు తెరిచి చూడగా అప్పటికే మృతిచెంది ఉంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఆలేరు: ప్రమాదవశాత్తు రైల్లోంచి జారిపడి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం రాత్రి ఆలేరు రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. ప్రమాదానికి సంబంధించి తెలిసిన వివరాలు ఇలా... ఆలేరులోని సంతోషినగర్‌కు చెందిన కాతా సంతోష్ (21) అనే యువకుడు శనివారం సెల్ రిపేర్ కోసం జనగామ జిల్లాకు వెళ్లి రాత్రి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఇంటికి పయానమయ్యాడు. రైలు రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుండగా కనకదుర్గ ఆలయం సమీపంలో సంతోష్ ప్రమాదవశాత్తు రైల్లోంచి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపగా కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సంతోష్ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. భువనగిరి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెరిగిన మూసీ నీటి ప్రవాహం



మానాయకుంట వద్ద నీట మునిగిన బ్రిడ్జి పిల్లర్లు

అడ్డగూడూరు: రెండు రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలకు మూసీ నీటి ప్రవాహం పెరిగింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం వరకు మానాయకుంట, గురజాల మధ్య రాకపోకలకు అంతరాయమేర్పడింది. మధ్యాహ్నం నుంచి మూసీ దాటే అనుభవం ఉన్న ప్రయాణికులను మాత్రమే అటు, ఇటు దాటించారు. బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రవాహం ఎక్కువైనప్పుడు కొంత అంతరాయం కలిగినప్పటికీ ఆ ఒడ్డుకు, ఈ ఒడ్డుకు నిర్మాణ పనులు జరిగాయి.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

అడ్డగూడూరు: మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఏర్పాటు చేసిన గణేషుడికి ఆదివారం కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర వైస్‌చైర్మన్ నాగరిగారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పొలెపాక అబ్బులు, ఎంపీటీసీ బొమ్మగాని అంజమ్మ, వల్లంభట్ల రవి, బొమ్మగాని లక్ష్మయ్య, కన్నెబోయిన గంగరాజు, కప్పల రాజేష్‌గౌడ్, పనుమటి భిక్షం, సురేష్, సతీష్ పాల్గొన్నారు.

వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

తుర్కపల్లి : కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న వృత్తిదారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహమిచ్చి ఆదుకోవాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరు దుర్గయ్య కోరారు. ఆదివారం ఆయన మండలంలోని మాదాపూర్, గోపాల్‌పూర్ గ్రామాల్లో టీ-మాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వృత్తిదారులు తమ హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో వెనక్కి పోరాదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు వోజయ్య, బాలనర్సయ్య, యాదయ్య, కిష్టయ్య, మల్లయ్య, రాజు, ఆంజనేయులు, టి.గోవర్ధన్, టి.మురళి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా కరపత్రం ఆవిష్కరణ

యాదాద్రి రూరల్ : గీత పనివారల సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 29న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నా కరపత్రాన్ని గుట్టలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అయిలి సత్తయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు శాశ్వత లైసెన్సు విధానం అమలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో లైసెన్స్ రెన్యువల్ చేస్తుండడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. దివంగత నేత గీత పనివారల పితామహుడు బొమ్మగాని ధర్మభిక్షం ఆధ్వర్యంలో పోరాడి సాధించిన హక్కులు అమలు కావట్లేదన్నారు. వృత్తిదారుల సమస్యల పరిష్కారానికై 29న చేపట్టే ధర్నాను వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, గీత పనివారల సంఘం నాయకులు గుండు వెంకటేశం, కేశవులు, బిక్షపతి, ఆంజనేయులు, ఇస్తారి, లక్ష్మీనారాయణ, నరేష్, శివ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

యాదాద్రి రూరల్ : తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీమాస్) ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు పిలుపునిచ్చారు. గుట్టలో ఆదివారం నిర్వహించిన టీమాస్ ఫోరం ముఖ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని ఏఆర్‌గార్డెన్‌లో జరిగే ఫోరం ఆవిర్భావ సభకు సబ్బండ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి, రాంచందర్, క్రాంతికుమార్, శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జిల్లాకేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సల్లూరి కుమార్ అన్నారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఆదివారం బైక్‌ర్యాలీ తీశారు.

క్రిమీలేయర్ ఎత్తివేయాలి

యాదాద్రి రూరల్ : ఓబీసీలకు క్రిమీలేయర్ ఎత్తివేయాలని ఓబీసీ జాతీయ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి అన్నారు. గుట్టలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఎంబీఏలు ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగులు ఎంతోమంది ఉన్నారని, వారందరికీ బేషరతుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్యుయ్య, నాయకులు సాంబేష్, అశోకాచారి ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన ముద్దం ప్రతాప్‌రెడ్డి గుండె ఆపరేషన్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ ఆదివారం బాధితుడికి అందించారు. ఆయన వెంట తూంకుంట కేశనాగులు, గోసుల బిక్షపతి, అన్నారం చంద్రశేఖర్, వడ్లకొండ శ్రీకాంత్, యాకుబ్, ప్యారారాం రాములు, వెంకటేష్ ఉన్నారు.

భిక్షమయ్యగౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో డీసీసీ అధ్యక్షుడు బిక్షమయ్యగౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జి.మల్లేశం, కాంగ్రెస్ మండల కార్యదర్శి కె.అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సిద్దులు, గ్రామశాఖ అధ్యక్షుడు బి.జగన్, బీసీ సెల్ అధ్యక్షుడు కె.హన్మంతు, కొరటికల్ సర్పంచ్ కె.యాదగిరి, లోడి శ్రీనివాస్, కె.దశరథరెడ్డి, కె.గణేష్, నారాయణ పాల్గొన్నారు.

కస్తూర్బా ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం) : కస్తూర్బా పాఠశాలల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.వెంకన్న కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వేసవి సెలవుల్లో వేతనం చెల్లించాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీధర్‌రెడ్డి



బీజేపీ కండువా కప్పుతున్న దొంతిరి శ్రీధర్‌రెడ్డి

మోటకొండూర్ : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతిరి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి మోసపూరిత పాలన చేస్తోందన్నారు. తెలంగాణాలో టీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నయం బీజేపీనేనని ప్రజలంతా తమ వైపే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు బీజేపీకి పట్టం కడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఇక్కుర్తి గ్రామానికి చెందిన హ రికృష్ణ, మాటూరి గ్రామానికి చెందిన అంజాల వెంకటేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు పార్టీలో చేరారు. వీరికి దొంతూరి శ్రీధర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో నాయకులు జోగిరెడ్డి, ఎల్లక్రిష్ణారెడ్డి, సిద్ధారెడ్డి, స్వామి, ఉప్పలయ్య, శ్రీను పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని యువమోర్చ జిల్లా అధ్యక్షుడు సురకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో యువమోర్చ మండల అధ్యక్షుడు బొలగాని శ్రీధర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్17 ప్రాధాన్యత గురించి మండలంలోని అన్ని పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేసి దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలవ్యాప్తంగా బైక్‌లతో తిరంగయాత్ర ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల 5న ఆలేరులో రన్ ఫర్ నవభారత్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విమోచన దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరించాలని, లేనిచో యువమోర్చ ఆధ్వర్యంలో తామే ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఆవిష్కరిస్తామన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీటీఆర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, బొట్ల శ్రీనివాస్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పట్నం కపిల్, గాజుల బాలరాజు, అశోక్‌తేజ, భువనగిరి సాయి, గంగపురం రమేష్, బండ్రు మధు, బోడిగె గణేష్, నవీన్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలి

ఆలేరు : ఆలేరు, జీడికల్ రహదారి మీదుగా చేపడుతున్న హైవే బైపాసు వద్ద ప్రమాదాల నివారణకు అధికారులు అండర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరముందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండ్రు శోభారాణి అన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యకర్తలు ఆదివారం జీడికల్ రోడ్డుపై చేపట్టిన రాస్తారోకోలో పాల్గొని మాట్లాడారు. అధికారులు అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయకుండానే హైవే బైపాసు పనులు చేపడుతుండడం వల్ల ప్రయాణికులు, ప్రజలు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదముందని ఆందోళన వెలిబుచ్చారు. సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ రహదారి మీదుగా నిత్యం ప్రయాణిస్తుంటారని, ప్రజల అవసరాలను గుర్తించకుండా బైపాస్ రహదారి పనులు చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చామకూర అమరేందర్‌రెడ్డి, ఎండీ.సలీం, సాంబిరెడ్డి, మాజీ ఎంపీపీ దడిగె ఇస్తారి, జెట్ట సిద్దులు, నాయకులు ఆరె.రాములు, గ్యాదపాక దానయ్య, దూడల యాదగిరి, బాబు, సంతోష్, బి.వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి : కల్లూరి



క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న కల్లూరి రాంచంద్రారెడ్డి

బొమ్మలరామారం : యూత్ అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి రాంచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బోయినిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గల క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకే మారుమూల గ్రామాల్లో యువతకు క్రీడా సామగ్రి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు బోనంకూర మల్లేష్, రమేష్, భాను, లక్ష్మణ్, భాస్కర్, గ్రామ యువత పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



ఆలేరు : (జాల గ్రామంలో అన్నదానం చేస్తున్న భక్తులు



బొమ్మలరామారం : మర్యాల గ్రామంలో..

బొమ్మలరామారం : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను మూడోరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్నేహ త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద వార్డు సభ్యుడు గూదె యామినిబీరుమల్లయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని మర్యాల గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, ఉప సర్పంచ్ ముద్దం శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. బోయినిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి రాంచంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్యారారాం రాములు, అన్నారం శేఖర్, బిక్షపతి, రవీందర్, యాదగిరి, పాండు, హరికృష్ణ, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాజాపేట : వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలోని జాల గ్రామంలో ఆదివారం భక్తులు అన్నదానం నిర్వహించారు. లంబోదరునికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాగూర్ నాగరాణిప్రమోద్‌సింగ్, ధరమ్‌సింగ్, ఉపేందర్‌సింగ్, వినోద్‌సింగ్ పాల్గొన్నారు.

ఆలేరు : ఆలేరులోని చింతల్‌బస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. ముందుగా గణేషుడికి పూజలు నిర్వహించి హోమం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు గనగాని ఆనందం, విక్రమ్, సంతోష్, రమేష్, రాజేష్, రాము పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట40, చిక్కుడు36, క్యాప్సికం48, మిర్చి(సన్న)28, మిర్చి(దొడ్డు)40, క్యారెట్40, క్యాబేజీ28, బెండ30, దొండ32, చామగడ్డ32, బీర28, కాకర36, ఆలుగడ్డ20, వంకాయ30, బీట్‌రూట్30, గోకర28, బీన్స్30, ఉల్లిగడ్డలు తెల్లవి-26, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

అర్హులైన ముస్లింలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

భువనగిరి టౌన్ : అర్హులైన ముస్లింలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.గ యాస్ అన్నారు. భువనగిరిలో ఆదివారం నిర్వహించిన ఆవాజ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింలలో వెనుకబాటు తనం అధికంగా ఉందని, 90శాతం మంది అత్యంత దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. జహంగీర్, మీర్ ఖాజా అలీ, ఎస్‌కె.లతీఫ్, మీర్ యూసుఫ్ అలీ, ముక్తార్ హుస్సేన్, లతీఫ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రమేష్‌నాయక్

భువనగిరి రూరల్ : భువనగిరి మండలం రెడ్డినాయక్ తండాకు చెందిన భుక్యా రమేష్‌నాయక్‌ను ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్ ఉత్తర్వులు జారీచేశారు. నియామక ఉత్తర్వులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదివారం రమేష్ నాయక్‌కు అందించారు.

టీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ నియామకం

భువనగిరి రూరల్ : టీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నియమించారు. పట్టణంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోయే విధంగా మండల సమన్వయ కమిటీ వ్యవహరిస్తుందన్నారు. అబ్బగాని వెంకట్ గౌడ్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, జనగాం పాండు, అతికం లక్ష్మీనారాయణ గౌడ్ సమన్వయ కమిటీ సభ్యులుగా కొనసాగుతారని పేర్కొన్నారు.


రాంబాబుకు వినతిపత్రం అందిస్తున్న సెర్ప్ ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని సెర్ప్ ఉద్యోగులు ఆదివారం టీఆర్ ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి స్వప్న, సంతోష్‌కుమార్ మాట్లాడుతూ 12రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. హెచ్‌ఆర్ పాలసీ, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మహేశ్వరీ, సురేష్, రజిత, సంధ్య, భాగ్యలక్ష్మి శ్రీలత, షాహీన్ ఉన్నారు.

ఘనంగా శ్యాంసుందర్‌రావు జన్మదిన వేడుక

బీబీనగర్/ భువనగిరి టౌన్ : జిల్లాలోనే కాకుండా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీబీనగర్‌లోని సామయి వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో, పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పడమటి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు పడాల నర్సింగ్ రావు, ఎంపీపీ సుదర్శన్, బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖిల్లా అభివృద్ధిపై మాట నిలుపుకోని సీఎం

భువనగిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా చారిత్రాత్మక భువనగిరి ఖిల్లా పర్యాటక రంగంలో వెనుకబడి ఉందని యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన అనుచరులు , పర్యాటక ప్రేమికులతో కలిసి ఖిల్లాను అధిరోహించి ఆసాంతం పరిశీలించారు. అనంతరం ఖిల్లా పైనే జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రికి వచ్చే భక్తులు విధిగా భువనగిరి ఖిల్లాను సందర్శించే అవకాశం ఉన్నందున ప్రతిపాదన పనులన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. యువ తెలంగాణ నాయకులు తాడూరి కృష్ణ, జక్కుల కమలాకర్, కుశంగుల రాజు ఉన్నారు.

పరిహారం అందించాలని మంత్రిని కలిసిన భూనిర్వాసితులు

తుర్కపల్లి : మండల కేంద్రానికి చెందిన భూనిర్వాసితులు తమకు పరిహారాన్ని అందించాలని కోరుతూ ఆదివారం భారీనీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా తమ భూముల గుండా కాల్వ నిర్మాణ పనులు చేపట్టి మూడేళ్లయినా పరిహారం అందలేదని పేర్కొన్నారు. కాల్వ నిర్మాణంతో భూములు కోల్పోయి పంటలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

క్రీడల్లో ఆసక్తిచూపే విద్యార్థులను ప్రోత్సహించాలి

● పీఈటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయసాగర్

భువనగిరి టౌన్ : క్రీడల్లో ఆసక్తి చూపే విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ప్రోత్సహించాలని పీఈటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తునికి విజయసాగర్, సీనియర్ పీడీలు హన్మంత్‌రావు, గంధమల్ల స్వామి రాజు కోరారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. క్రీడలకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు క్రీడా వసతులు కల్పించాలన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు సమిష్టి కృషి చేయాలన్నారు. సమావేశంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి గోపాల్, పీఈటీల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.స్వామి రాజు, కె.గోపాల్, సౌజన్య, జోసఫ్, శోభారాణి, కుమార స్వామి పాల్గొన్నారు.


విజయసాగర్‌ను సత్కరిస్తున్న పీఈటీలు

భక్తిశ్రద్ధలతో నవరాత్రి పూజలు


పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి టౌన్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం వివిధ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. మునిసిపల్ చైర్మపర్సన్ సుర్వి లావణ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పట్టణ సీఐ ఎం.శంకర్‌గౌడ్ , నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితర నాయకులు పలు గణేశ్ మండపాల వద్ద పూజలు చేశారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభాగ్యులకు అన్నదానం

భువనగిరి రూరల్ : పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న అభాగ్యులకు స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. పట్టణంలోని రైల్వేస్టేషన్, భువనగిరి గంజ్ ప్రధాన రహదారి పక్కన, మార్కెట్ యార్డులో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు వైసంజీవ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న అభాగ్యులకు ఫౌం డేషన్ ఆధ్వర్యం లో ప్రతినెలా రెండు, నాలుగో ఆదివారాల్లో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నవీన్ కుమార్, రాజేందర్, మంద రాజు గౌడ్, సురేష్, నిరంజన్, నవీన్, నాగరాజు, నరేష్, శ్రీకాంత్, నరేందర్, రవికాంత్, కుమార్ పాల్గొన్నారు.



అన్నం ప్యాకెట్లు అందిస్తున్న స్కైఫౌండేషన్ సభ్యులు

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి



లేఖలను పోస్టు చేస్తున్న భాషా పండితులు

భువనగిరి టౌన్ : భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గండమల్ల విశ్వరూపం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరిలో ఆదివారం నిర్వహించిన పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదోన్నతుల కల్పనకు 7నెలల క్రితం జారీ చేసిన జీవోలు 17,18నేటికీ అమలుకు నోచుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియచేస్తుందన్నారు. ఈమేరకు సీఎంకు రాసిన లేఖలను పోస్టు చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఉపేందర్, యాటరాములు, అయితగోని వెంకటేశ్వర్లు, మర్రి గంగమ్మ, ఎస్ వీరస్వామి, వేణు, నాగమల్లు, ఎం నరేంద్ర పాల్గొన్నారు.

టీ-మాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

బీబీనగర్ : సామాజిక సంఘాల టీ-మాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నేతలు ఆదివారం పట్టణంలో బైక్‌ర్యాలీ తీశారు. బైపాస్ రోడ్డునుంచి పోచంపల్లి, బ్రహ్మణపల్లి చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సామాజిక సంఘాల నాయకులు టంటం జహంగీర్, వేవల్లాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 93శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగట్లేదన్నారు. కులాల వారీగా సరైన బడ్జెట్ కేటాయింపులు చేసి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని లేదంటే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు టి.వెంకటేష్, గాడి శ్రీనివాస్, శ్రీరాములు, శ్రీనివాస్, ఈశ్వర్, రమేష్, యాదగిరి, పాండు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో పలువురి చేరిక

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన పలువురు యువకులు సర్పంచ్ శివగళ్ల ఇస్తారి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎరుకల సుధాకర్‌గౌడ్, బొక్క జైపాల్‌రెడ్డి, మండ ల అధ్యక్షుడు పిట్టల అశోక్, సతీష్‌గౌడ్, రమేష్‌గౌడ్, అయిలయ్య, నరేష్, రమేష్, రాజు, బాలకృష్ణ, శివ, మైసయ్య, గణేష్ ఉన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 28-8-2017
గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ ఆగస్టు25 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ14, టమాట44, చిక్కుడు36, క్యాప్సికం26, గోకరకాయ20, మిర్చి (లావు)28, మిర్చి (సన్న) 26, క్యారెట్38, క్యాబేజీ10, బీన్స్34, బెండకాయ20, దొండకాయ18, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ24, బీరకాయ20, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ26.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమనంద

● మందుల మాయాజాలం

కుమ్మక్కు



● మందుల కంపెనీలు, వైద్యులు, అమ్మకందారులు డీల్
● బ్రాండెడ్ పేరుతో జనరిక్ ఔషధాల విక్రయం
● అక్షరం తేడాతో మార్కెట్‌లో నకిలీలు
● అవసరం లేని మందులు రాసి సీజన్‌లో రూ.2లక్షలు బహుమతిగా పొందిన ఓ వైద్యుడు
● మరో డాక్టర్ కుటుంబానికి కారు బహుమతి

ఫార్మా పరిశ్రమలు, వైద్యులు, మందుల దుకాణాల యజమానులు కుమ్మక్కై అక్రమ దందాకు పాల్పడుతున్నారు. ఆరోగ్యం బాగా లేదని ఆస్పత్రికెళ్లిన రోగులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు. ఫీజులు, వైద్య పరీక్షల పేరిట ఆస్పత్రి నిర్వాహకులు, తక్కువ ధరకు లభించే జనరిక్ మందులను బ్రాండెడ్ మాటున మందుల దుకాణాల యజమానులు దోపిడీకి పాల్పడుతున్నారు. ఫలితంగా రోగుల జేబు గుల్లవుతున్నా ఆరోగ్యం కుదుట పడని పరిస్థితి.

- భువనగిరి టౌన్

ఉమ్మడి జిల్లాలో సుమారు 1500 ఔషధ విక్రయ దుకాణాలు ఉండగా రోజువారీగా సుమారుగా రూ.3కోట్లకు పైగా విక్రయాలు జరుగుతుంటాయి. దుకాణదారులు వైద్యులు ప్రిస్కిప్షన్‌లో రాసిన మందులకు బదులుగా సబ్‌స్ట్యూట్ పేరిట అధిక లాభాలు వచ్చే ఇతర మందులు విక్రయిస్తున్నారు. మరికొందరు ఫార్మా కంపెనీకి చెందిన బ్రాండెడ్‌కు బదులుగా జనరిక్ మందులను అంటగడుతున్నారు. ఇంకొందరు మరింత బరితెగింపుగా వ్యవహరిస్తూ నకిలీ మందులను అంటగుడుతున్న ఉదంతాలు నిత్యకృత్యమయ్యాయి. అయితే బ్రాండెడ్, జనరిక్ మందుల ధరల మధ్య భారీ వ్యత్యాసం ఉంటుంది. జనరిక్‌తో పోలిస్తే బ్రాండెడ్ ధర అధికంగా ఉంటుంది. నకిలీ మందుల ధరలు మరింత దిగదుడుపుగా ఉంటాయి. కాని అన్ని రకాల మందులను బ్రాండెడ్ ధరలకే విక్రయిస్తూ రోగలను దోచుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు మందుల దుకాణాదారులు సిండికేట్‌గా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అంతా జనరిక్‌మయం ...

ప్రస్తుత మార్కెట్లో వ్యాపారమంతా జనరిక్ మయంగా మారింది. బ్రాండెడ్ మందులకు బదులుగా కొందరు యజమానులు జనరిక్ మందులను విక్రయిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు జనరిక్ మందుల రేట్లు అందుబాటులో ఉంటాయి. జనరిక్ మందులను విక్రయించే ముందు విధిగా కొనుగోలుదారుడికి తెలియజేయాల్సి ఉంటుంది. బిల్లుపై డిస్కౌంట్ సైతం ఇవ్వాల్సి ఉంటుంది. కాని ఇవేమీ పట్టని మందుల దుకాణాల యజమానులు డాక్టర్లు రాసిన మందుల చీటీని పట్టుకుని వచ్చిన వారికి ముందుగానే ఆ రకం లేదు... అదే మాదిరిగా పనిచేసే మరో రకం ఉంది ఇమ్మంటారా అని అడిగి బ్రాండెడ్ మాటున జనరిక్ అంటగుడుతున్నట్టు తెలుస్తుంది. అయితే ఇవన్ని రోగులకు తెలియకపోతుండడంతో మందుల వ్యాపారులకు లాభాల పంట పండుతోంది. ఉదాహరణకు ఏమోక్సిసిలిన్ బ్రాండెడ్ ధర రూ.101కి ఉంటే జనరిక్‌లో కేవలం రూ.38కే వస్తుంది. కాని దుకాణాదారులు మాత్రం బ్రాండెడ్ ధరతోనే జనరిక్ మందులను అంటగడుతున్నారు.

అక్షరం తేడాతో ...

బహిరంగ మార్కెట్లో బ్రాండెడ్ పేరుతో లభించే మందులు చిన్నపాటి పేరు మార్పిడితో జనరిక్ మందులుగా అందుబాటులోకి వస్తున్నాయి. అక్షరం తేడాతో మార్కెట్లోకి వస్తున్న మందుల పని తీరు అంతంతా మాత్రంగానే ఉంటోంది. అదేవిధంగా నాసిరకమైన మందులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. ఈ విషయం చాలా మందికి తెలియదు. ఇదే అదనుగా దుకాణాదారులు ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతూ మోసపూరితంగా లక్షలు గడిస్తున్నారు. జ్వరానికి సంబంధించి ఓ బ్రాండెడ్ జనరిక్‌గా వచ్చే 10 గోలీల పట్టి మందుల దుకాణాదారునికి కేవలం రూ.7కే లభిస్తుంది. రూ.10కి విక్రయించాల్సి ఉంటుంది. కానీ ఎమ్మార్పీ ధర మాత్రం బ్రాండెడ్ మందుల ధర మాదిరిగా రూ.80గా ముద్రించి ఉంటుంది. యజమానులు మాత్రం మీకోసం రూ.5 సబ్సిడీతో రూ.75కు ఇస్తున్నట్టు పేర్కొంటూ యధేచ్ఛగా దోపిడీకి పాలుపడుతున్నారు.

అనుబంధ మందుల దుకాణాల్లో మరింతగా ...

ప్రైవేట్ ఆస్పత్రుల్లో కొనసాగుతున్న మందుల దుకాణాల్లో దోపిడీ మరింతగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. నెలవారీగా సదరు డాక్టర్‌కు పెద్ద మొత్తంలో ఇవ్వాల్సి ఉండడంతో దుకాణ యజమానులు యథేచ్ఛగా జనరిక్ లేదా నకిలీ మందులను రోగులకు అంటగడుతున్నారు. ఈ తతంగమంతా వైద్యుడికి తెలిసినప్పటికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా జనరిక్ కంపెనీలు ఇచ్చే ఆఫర్లు, విదేశీ పర్యటనలు, బహుమతులకు వైద్యులు, మందుల దుకాణ యజమానులు ఆశపెడుతూ ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. మందుల సామర్థ్యంపై అవగాహన కోసం మెడికల్ రిప్రంజంటేటివ్స్ ఇచ్చే శాంపిల్స్‌ను సైతం వైద్యులు, మందుల దుకాణ యజమానులు కుమ్మక్కై రోగులకు అవసరం లేకుండా అంటగుడుతున్నట్టు తెలుస్తోంది.

సీజన్‌లో రూ. 2లక్షలు నజరాన పొందిన ఓ వైద్యుడు ...

భువనగిరికి చెందిన ఓ ప్రైవేటు వైద్యుడు ప్రస్తుత సీజన్‌లో ఓ ఫార్మ కంపెనీ నుంచి రూ.2లక్షలు విలువ చేసే బహుమతి పొందినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు అతడు చేసిందల్లా మందుల దుకాణ యజమానితో కలిసి ఫార్మా కంపెనీ మందులను రోగులకు అవసరం లేనప్పటికీ బలవంతంగా అంటగట్టడమే. అదేవిధంగా మరో వైద్యుడు తన కుటుంబానికి నూతన కారును కోరగా కొనుగోలు డౌన్ పేమెంట్‌గా సదరు కంపెనీ భరించగా నెలవారి ఈఎంఐ మందుల దుకాణం, ల్యాబ్ యజమానులు చెల్లిస్తున్నట్టుగా తెలిసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా వ్యవహారం శృతిమించినట్టు పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

మినీ లోకం



జాతీయ త్రోబాల్ జట్టుకు భువనగిరి వాసి ఎంపిక



భువనగిరి రూరల్ : భువనగిరి మండలం మన్నెవారి పంపు గ్రామానికి చెందిన సామల శరత్‌కువార్‌రెడ్డి జాతీయ త్రోబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 28నుంచి 30వ తేదీ వరకు మలేషియాలో నిర్వహించే ఏషియన్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆయన భారత్ జట్టు తరపున పాల్గొననున్నారు. గతంలో నేపాల్‌లో నిర్వహించిన ఏషియన్ త్రోబాల్ పోటీల్లో పాల్గొని బంగారం పతకాన్ని సాధించడంతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని బహుమతులు పొందాడు. జాతీయ జట్టుకు ఎంపికైన శరత్‌కుమార్‌రెడ్డిని భువనగిరి సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, సర్పంచ్‌లు బోయిని కళ, ఎడ్ల సుమిల తదితరులు అభినందించారు.

రైఫిల్ షూటింగ్‌లో అభిలాష్‌రెడ్డికి గోల్డ్ మెడల్



చౌటుప్పల్ : మండలంలోని చింతలగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి అభిలాష్‌రెడ్డి 9వ సౌత్ జోన్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఆగస్టు 21నుంచి 26వరకు చెన్నైలో నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో 50మీ. రైఫిల్ షూటింగ్ పోటీలు జరిగాయి. పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక తదితర రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న అభిలాష్‌రెడ్డి అత్యంత ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించాడు. పోటీల్లో మెడల్స్ సాధించిన విజేతలకు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సీతారామరావు, తమిళనాడు ముఖ్యమంత్రి పళని స్వామి మెడల్స్ అందించారు. గోల్డ్ మెడల్ సాధించిన అభిలాష్‌రెడ్డికి సీతారామరావు మెడల్‌ను అందించగా ముఖ్యమంత్రి పళని స్వామి అభినందించారు. కాగా అభిలాష్‌రెడ్డి గతేడాది హైదరాబాద్‌లో నిర్వహించిన 10మీ. రైఫిల్ షూటింగ్‌లో రజత పతకం సాధించాడు. అంతరాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన అభిలాష్‌రెడ్డిని పలువురు అభినందించారు.



నెమలిని పోలీసులకు అప్పగించిన బేగంపేట గ్రామస్తులు

రాజాపేట : గాయాలపాలైన జాతీయ పక్షి నెమలిని ఆదివారం సాయంత్రం మండలంలోని బేగంపేట గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. గ్రామానికి చెందిన సందీప్, మహేష్ వ్యవసాయ పొలం వద్ద గల గుట్టల్లో పశువులను మేపుతుండగా నడవలేకుండా నిస్సాహాయ స్థితిలో ఉన్న నెమలిని చూసి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బీసన్నకు అప్పగించారు. నెమలిని ఫారెస్ట్ అధికారులకు తిరిగి అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చారి, పోలీస్ సిబ్బంది కుమార్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దాసిరెడ్డిగూడెం యువకుడికి ఓయూ డాక్టరేట్

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడేనికి చెందిన దంతూరి నర్సింహకు ఓయూ డాక్టరేట్ లభించింది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వి.జ్ఞానేశ్వర్ పర్యవేక్షణలో గవర్నింగ్ ఎ మెట్రో పాలసీస్ ఎ స్టడీ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ అనే అంశం పై పరిశోధన పూర్తి చేసి సమర్పించినందుకు డాక్టరేట్ లభించింది. నర్సింహకు డాక్టరేట్ రావడంపై బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్థులు అభినందించారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : సునీత



సదస్సులో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీత

భువనగిరి టౌన్ : అభివృద్ధిలో కీలకమైన కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం (టీఆర్ఎస్‌కేవీ) జిల్లా సదస్సులో ఆమె మాట్లాడారు. సత్వర అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన నూతన పారిశ్రామిక విధానంతో రాష్ట్రంలో పలు నూతన పరిశ్రమలు ఏర్పడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మరో రెండు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్మికుడి సంక్షేమానికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారన్నారు. కార్మికులను ప్రభుత్వం ఓ శక్తిగా గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని రంగాలతో పోలిస్తే కార్మిక రంగానికి ఎనలేని ప్రాముఖ్యత ఉందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ మాట్లాడుతూ అన్ని రంగాలకు చెందిన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించింది టీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సమావేశంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, సంఘం జిల్లా నాయకుడు మందుల వెంకటయ్య, నర్సింగ్‌రావుతో పాటు 28 రంగాలకు చెందిన కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

అలరించిన లక్ష్మీ నృసింహుడి కల్యాణ పద్యనాటకం

యాదాద్రి టౌన్ : తెలంగాణ భాషా సంస్కృతి సభ, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్, తెలంగాణ ఫిలీం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త నిర్వహణలో పట్టణంలోని యాదగిరి గార్డెన్‌లో ఆదివారం సాయంత్రం ప్రదర్శించిన పౌరాణిక భక్తిరస పద్యనాటకం, యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి కల్యాణం భక్తులను అలరించింది. పౌరాణిక భాషలో నటులు, పద్యాలు, పాటలు, నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో నిర్మాత నామా చంద్రబాబు, రచయిత అమరలింగేశ్వరశర్మ, దర్శకుడు సాయిలక్ష్మీ శాగంటి, ఎంపీటీసీ కైరంకొండ వినోద్‌కుమార్, ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు.



పద్యనాటకంలోని సన్నివేశం

కార్మికులకు కనీస వేతనాలు అందజేయాలి : సీఐటీయూ

చౌటుప్పల్ టౌన్ : కార్మికుల కనీస వేతనాలను అందజేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం టీమాస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ పాష, నాయకులు మాండ్ర శ్రీను, నందీశ్వర్, బత్తుల దాసు, జంగయ్య, ఈశ్వరయ్య, భాస్కర్, వెంకటేశం, పాపయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు

సంస్థాన్‌నారాయణపురం: పండుగలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలని జడ్పీటీసీ బొల్ల శివశంకర్ అన్నారు. మండలంలోని కుర్మకొత్తగూడెంలో బీరప్ప బోనాలోత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు సాంప్రదాయ బద్ధంగా బోనాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వల్లూరి గాలయ్య, గనం అంజయ్య, బర్ల పాండు, గనం సత్తయ్య, కోడూరు శ్రీశైలం, గనం కృష్ణయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పద్మశాలి కుటుంబీకులు భక్తిశ్రద్ధలతో బోనాలను ఊరేగింపుగా ఆలయానికి తరలించి భక్తిప్రవత్తులతో నైవేద్యం సమర్పించారు. మండల పరిధిలోని రేవణపల్లి గ్రామంలో పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో భద్రావతీదేవి అమ్మవారి బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు గుర్రం చంద్రయ్య, కడవేరు చంద్రయ్య, కార్యదర్శి కొంగరి వెంకటేష్, సూరపల్లి పాండు, వనం వెంకటేష్, సూరపల్లి ప్రభాకర్, మల్లేష్, అంజయ్య, సిద్దిరాములు, ధనంజయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


పోచంపల్లిలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

గణేష్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ టౌన్ : మండలకేంద్రంలోని శ్రీగణేష్ నగర్ రోడ్డు నెంబర్4 కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మన్నె ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీవాసులు సమావేశమై అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సీహెచ్ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా కె.చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా పాండు, కోశాధికారిగా ఎస్.భుజంగరెడ్డి ఎన్నికయ్యారు.


రోడ్లపై నాట్లు వేస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు

రోడ్లపై నాట్లువేసి వినూత్న నిరసన

చౌటుప్పల్ రూరల్: ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని జైకేసారం గ్రామంలో ఆదివారం బురమయమైన రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ వర్షాకాలం వస్తే గ్రామంలోని రోడ్లన్నీ నడవ లేని స్థితిలో ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో పల్లె శివకుమార్, మాడగోని కిరణ్, వనం విజయ్, పొట్ట దుర్గప్రసాద్, నక్క నవీన్ పాల్గొన్నారు.

టీమాస్ సభను విజయవంతం చేయాలి

వలిగొండ: భువనగిరిలో ఈనెల 29న జరిగే టీమాస్ ఫోరం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చాట్ల పాండు, నాయకులు తుర్కపల్లి సురేందర్, వేముల జైపాల్,శంకరయ్య, ఉదయ్, యాదగిరి, అంజయ్య పాల్గొన్నారు.

కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ టౌన్: కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు కె.లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలుష్య పరిశ్రమలపై పీసీబీ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, పీసీబీ అధికారులు పరిశ్రమల యాజమాన్యాలు కుమ్మక్కై ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, ఎస్‌ఏ రెహమాన్, బద్దుల సుధాకర్,రొండి నర్సింహ, కుంటి పాపయ్య, గుడ్డేటి భిక్షపతి, లింగస్వామి, దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవీ శ్యాంసుందర్‌రావు జన్మదిన వేడుకలు

వలిగొండ, భూదాన్‌పోచంపల్లి : వలిగొండ, పోచంపల్లి మండల కేంద్రాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు జన్మదిన వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వలిగొండ మండల నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, సుర్కంటి రంగారెడ్డి, దంతూరి సత్తయ్యగౌడ్, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మత్స్యగిరి, శీలోజు శ్రీరాములు, బోళ్ల సుదర్శన్, మత్స్యగిరి, అంజయ్య, రాజు, పోచంపల్లి నాయకులు వేముల అశోక్, నర్ల నర్సింగ్‌రావు, ఎన్నం శివకుమార్, రంగారెడ్డి, చింతల రామకృష్ణ, కేసారం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామచందర్



చౌటుప్పల్: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ రామచందర్ ఐఎన్‌టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. రామచందర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఆలిండియా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కొంతకాలంగా ఐఎన్‌టీయూసీ బలోపేతానికి రామచందర్ విశేషంగా కృషి చేస్తున్నారు. ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సేవలు అందిస్తున్నారు. తాజాగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామచందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ జిల్లాలో ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు ఎర్రగోని నాగన్నగౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

సంస్థాన్‌నారాయణపురం : స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయించాలని కోరుతూ ఆదివారం స్వర్ణకార సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ నెల రోజుల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చొల్లేటి యాదగిరిచారి, కట్ల భాస్కరచారి, కొండోజు లక్ష్మినర్సింహాచారి, రాచకొండ నిరంజన్‌చారి, రాచకొండ రామమూర్తి, కూరెళ్ల జ్ఞానేశ్వర, కొండోజు భీష్మాచారి, రాచకొండ రవీందర్, వజ్రాల వెంకటేశ్వర్లు, గుంటోజు వెంకటచారి పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్వర్ణకారులు


ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కార్యకర్తలు

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. దక్షిణ కాశ్మీర్‌లో పోలీస్ కాంప్లెక్స్‌పై ఉగ్రవాదులు దాడిచేసి ఎనిమిది మంది సైనికులను చంపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను కేంద్రప్రభుత్వం తుదముట్టించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ చౌటుప్పల్ బాగ్ కన్వీనర్ పోలేపల్లి నవీన్, పట్టణ నాయకులు శ్రీకాంత్, మహేష్, వంశీ, రాజు, కమల్, మల్లికార్జున్, గోపి, శివ, సందీప్, శశి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈనెల 25 నుంచి 27 వరకు బుకింగ్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - లై
శ్రీనివాస - అర్జున్‌రెడ్డి
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : పటేల్ సార్


ఆదివారం పిలాయిపల్లి కత్వా వద్ద మూసీ వరద ప్రవాహం

పోచంపల్లిలో మూసీ పరవళ్లు
స్తంభించిన రాకపోకలు

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మూసీ వరద ఉధృతి కావడంతో భూదాన్‌పోచంపల్లి మండలంలోని మూసీ బ్రిడ్జీల వద్ద వరద ప్రవాహం జోరుగా పరవళ్లు తొక్కుతున్నాయి. ఆదివారం పిలాయిపల్లి కత్వా వద్ద వరద ఉధృతి కొనసాగుతుంది. పెద్దరావులపల్లిలోని మూసీ బ్రిడ్జి లోలెవల్ వద్ద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఈ దారిలో రాకపోకలు స్తంభించి పోయాయి. బీబీనగర్-పోచంపల్లి మండలాలకు రాకపోకలు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.


పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి మూసీ బ్రిడ్జి వద్ద మూసీ వరద ఉధృతి

చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌లో కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు భూసేకరణకు పరిహారం ఖరారు చేయడంలో అధికారయంత్రాంగం నిమగ్నమైంది. రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు ఉమ్మడిగా గ్రామ సభలు నిర్వహిస్తూ రైతులను ఒప్పించే పనిలో పడ్డారు. మార్కెట్ ధరకు ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారానికి వ్యత్యాసం ఎక్కువగా ఉండడంతో కొన్ని గ్రామాల రైతులు భూములను ఇచ్చేందుకు విముఖత చూపిస్తున్నారు. అధికారులు రైతుల అభ్యంతరాలను సైతం పరిగణనలోకి తీసుకుంటూ గోదావరి జలాల ప్రాముఖ్యం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సాగునీటి వనరుల పెంపు వంటి విషయాలను వారికి వివరించి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు.

- చౌటుప్పల్ టౌన్



పరిహారంపై.. మల్లగుల్లాలు

రెవెన్యూడివిజన్ పరిధిలో 12రెవెన్యూ గ్రామాల నుంచి ప్రాజెక్టుకు 875.33ఎకరాల భూమిని 123జీవో క్రింద భూసేకరణ చేయాల్సి ఉంది. అందులో రెండుగ్రామాల్లోని 111.19ఎకరాల భూమికి రైతుల నుంచి ఒప్పందం తీసుకున్నారు. మిగిలిన 10 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల భూములకు ధరలు ఖరారు చేయనున్నారు.

పరిహారం ఖరారులో అధికారులు..

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అవసరమైన 875.33ఎకరాల భూమిని సర్వే చేసిన అధికారులు పరిహారం ఖరారుకు రైతులతో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్, ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారులు హైదర్‌ఖాన్ (నీటి పారుదల శాఖ ఈఈ), శారద(నీటి పారుదల శాఖ డీఈ) భూసేకరణ, రైతులకు చెల్లించే నష్టపరిహారం ఖరారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వలిగొండ మండలం పహిల్వాన్‌పురంలో ఎకరాకు 6.10 లక్షలు ఖరారు చేశారు. అదే విధంగా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో ఎకరాకు రూ.6.75లక్షలు నిర్ణయించారు. ఈ మేరకు ఆయా గ్రామాల రైతులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వలిగొండ మండలం సంగెం, వర్కట్‌పల్లి, చౌటుప్పల్ మండలం జైకేసారం, భూదాన్ పోచంపల్లి మండలం దర్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఒకటి, రెండు పర్యాయాలు గ్రామసభలు నిర్వహించారు. కానీ నష్టపరిహారం చెల్లింపులో తేడా ఎక్కువగా ఉండంతో రైతులు అంగీకరించలేదు.

రామన్నపేట, వెల్లంకి, సిరిపురం, లింగోజీగూడ, పంతంగి గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో ఒక గోదాం యజమాని హైకోర్టుకు వెళ్లడంతో అక్కడ భూసేకరణకు కొంత అంతరాయం ఏర్పడింది. మూసీ నదిపై గోదావరి జలాల ప్రవహం కోసం గొల్లెపల్లి- ధర్మారెడ్డి గ్రామాల మధ్య ఓవర్‌హెడ్ సొరంగ మార్గాన్ని నిర్మించారు. ఈ సొరంగ మార్గం వరకు గ్రావెల్ కాల్వను అదేస్థాయిలో నిర్మించారు. ఈ పనులన్ని గత ప్రభుత్వ హయాంలో జరిగాయి.

వ్యతిరేకిస్తున్న సంగెం రైతులు...

ఎంతో విలువైన పంట భూములను ఇచ్చేందుకు సంగెం రైతులు వ్యతిరేకిస్తున్నారు. పైప్‌లైన్లు వేసుకొని అభివృద్ధి పరుచుకున్న పంట పొలాలను తీసుకోవడంపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎకరం 15 నుంచి రూ.20లక్షల విలువైన తరిపొలాలను కేవలం రూ.6లక్షలకే ఇవ్వాలని ప్రభుత్వం అడగడం అన్యాయమని వాపోతున్నారు. కాగా, ఒకటి, రెండు రోజులలో సంగెం రైతులతో అధికారులు సమావేశమై భూములకు చెల్లించే నష్టపరిహారాన్ని నిర్ణయించనున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సేకరించనున్న భూముల వివరాలు

మండలం	గ్రామం	విస్తీర్ణం (ఎకరాల్లో)
వలిగొండ	పహిల్వాన్‌పురం	82- 32
	టేకులసోమారం	6-06
	సంగెం	74-04
	వర్కట్‌పలి	49-20
భూదాన్‌పోచంపల్లి:	ధర్మారెడ్డిపల్లి	13-12
చౌటుప్పల్	నేలపట్ల	105-14
	జైకేసారం	90-22
	పంతంగి	101-36
	లింగోజిగూడ	41-13
రామన్నపేట	వెల్లంకి	157-10
	సిరిపురం	73-06
	రామన్నపేట	80-21

మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి...



సంగెం గ్రామంలోని రైతుల నుంచి ప్రాజెక్టుకు సేకరించనున్న వ్యవసాయ భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెలించాలి. ప్రస్తుతం సంగెం ప్రాంతంలో ఎకరాకు 15నుంచి రూ.20లక్షల ధర పలుకుతోంది. మార్కెట్ ధర చెలించకుంటే కాల్వ నిర్మాణాన్ని అడ్డుకుంటాం. ప్రభుత్వం ఎకరాకు రూ.6లక్షలు చెల్లిస్తామనడం సరికాదు. ఇంతే పరిహారం ఇస్తే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది.ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రైతులు ఉద్యమాలకు దిగాల్సి వస్తుంది.

- వెంకట్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు

వచ్చే నెల 10లోపు పూర్తి చేస్తాం...



చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌లో వచ్చే నెల 10వ తేదీ లోగా కాలేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి చేస్తాం. చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట, భూదాన్‌పోచంపల్లి మండలాల్లోని 12 గ్రామాల్లో 875.33ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించే పనిలో నిమగ్నమయ్యాం. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వతో వచ్చే గోదావరి జలాలతో ఈ ప్రాంతమంతా సశ్యాశ్యామలం అయ్యే అవకాశం ఉంది. ప్రాజెక్ట్ భూసేకరణకు రైతులు సహకరించాలి

- ఎస్.సూరజ్‌కుమార్, ఆర్డీవో, చౌటుప్పల్

"అక్షయ్ కుమార్.. స్కూల్ బస్సు ఉదయం ఏడు గంటలకు రోడ్డు మీదకు వస్తుంది. అంటే అతను ఐదున్నరకు లేచి కాలకృత్యాలు తీర్చుకొని, స్నానం చేసి అంతో ఇంతో.. రాత్రి మిగిలిన హోంవర్కు చేసుకునేలోపు ఆరున్నర అవుతుంది. ఈలోపు అమ్మ టిఫిన్‌చేస్తే బలవంతం కొద్ది రెండు ఇడ్లీలు తిని రోడ్డు మీదికి బయలుదేరుతాడు. నాలుగో తరగతి చదువుతున్న తను పుస్తకాల బ్యాగు (సుమారు 25 కిలోలు) భుజానికి వేసుకొని, చేతిలో టిఫిన్ బాక్స్ పట్టుకొని పాదయాత్ర కొనసాగిస్తాడు. ఈలోపు బస్సు రానే వస్తుంది. ఆబస్సు ఆ ఊరు.. ఈ ఊరు.. ఆ గల్లీ.. ఈ గిల్లీ.. తిరిగి.. గుంతల రోడ్లలో పరుగులు పెడుతూ.. సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి.. 8.30 గంటలకు పాఠశాలకు చేరుతుంది. ఈ లోపు చిన్నారి అక్షయ్‌కుమార్ ఒళ్లు హూనమవుతుంది. పాఠశాలలో తరగతులు ముగించుకొని మళ్లీ నాలుగున్నరకు బస్సెక్కి కూర్చుంటాడు. మళ్లీ యథా ప్రయాణం ఒళ్లు హూనం. ఇంటికి వెళ్లేసరికి రాత్రి ఏడు గంటలవుతుంది. ఈ విధంగా సంవత్సరం పొడవునా ప్రయాణం చేస్తున్నాడు. ఇలా ఏడాది, రెండేళ్లు గడిచే సరికి వెన్ను నొప్పి, తలాభారం అంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాడు."

(ఈ విధంగా చేయడం సబబేనా ఓ తల్లిదండ్రులారా..! ఓసారి ఆలోచించండి)



చదువుల పేరుతో కిలో మీటర్ల కొద్దీ ప్రయాణం

కార్పొరేట్ విద్య కోసం తల్లిదండ్రుల పరుగులు

పట్టని పిల్లల ఆరోగ్యం

ఎదుగుదలపై ప్రమాదం

బాల్యంపై దూరాభారం

- (నల్లగొండ విద్య, మఠంపల్లి రూరల్)



నకిరేకల్ నియోజకవర్గంలోని తాటికల్‌కు చెందిన కొంతమంది విద్యార్థులు జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంతోపాటు వివిధ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం చదువుతున్నారు. తాటికల్ నుంచి నల్లగొండకు రావాలంటే సుమారు 21 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి. అది కూడా ఆటోలో. మరమ్మతుల పేరుతో ఏడాది క్రితం తాటికల్-నల్లగొండ రోడ్డు పనులు చేపట్టగా అది నేటికీ పూర్తికాలేదు. దీంతో ఆ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే ఒళ్లు హూనమవుతోంది. ఇక ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరుతున్న విద్యార్థులు రాత్రి 7 గంటలకుగానీ తిరిగి ఇంటికి చేరడం లేదు. రాగానే 2 గంటల పాటు హోంవర్క్. దీంతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆడుతూ పాడుతూ ఓనమాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు ఇలాంటి ఒత్తిడికి గురవుతుండడం ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. దీనికి తోడు నిత్యం ప్రయాణంతో కాలుష్యం బారిన పడి అనారోగ్యాలు తప్పవంటున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లా అంతటా ఉంది. చదువుల పేరుతో నిత్యం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణం విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి, అనారోగ్యానికి గురిచేస్తోంది.

ఏడాదిలో వేల కిలోమీటర్లు..

విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ముగింపు వరకు ఏడాది కాలంలో విద్యార్థులు వేలకిలోమీటర్లు ప్రయాణం చేస్తున్నారు. జూన్ 12 నుంచి ఏప్రిల్ చివరి నాటికి తరగతులు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు సుమారు 200 పైచిలుకు రోజులు పనిచేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు అంతకు మించి నడుస్తున్నాయి. అంతేగాక అదనపు తరగతులు నిర్వహిస్తున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారికి సెలవులు సైతం ఇవ్వడం లేదు. ఏడాదికి సగటున 220 రోజులకు సగటున 25 కి.మీ. ప్రయాణించాల్సి వస్తే ప్రతి విద్యార్థి విద్యా సంవత్సరంలో సుమారు 5 వేల కి.మీ.లకు పైగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. దీంతో దూర ప్రాంత విద్యార్థులు ఇబ్బందులెదుర్కొంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో 3,144 పాఠశాలలు...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3,144 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. అందులో 2,292 ప్రాథమిక పాఠశాలలు, 278 ప్రాథమికోన్నత పాఠశాలలు, 574 ఉన్నత పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు 2లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 1710 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, 3 లక్షల పైచిలుకు విద్యార్థులు చదువుతున్నారు. అందులో సింహభాగం నిత్యం ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.



కొఠారి కమిషన్ ఏం చెబుతోందంటే...

కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై కొఠారి కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సూచనలు చేసింది. విద్యార్థుల ఆవాస ప్రాంతాలకు కిలో మీటర్ దూరంలో ప్రాథమిక పాఠశాలలు, 3 కి.మీ. దూరంలో ప్రాథమికోన్నత పాఠశాలలు, 5 కి.మీ. దూరంలో ఉన్నత పాఠశాలలు ఉండాలని సూచించింది. అందుకనుగుణంగానే ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది.

అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం మెరుగ్గైన సౌకర్యాలే కల్పిస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పోటీ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంగ్లమాధ్యమం కోసం ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీంతో వారికి దూర భారం తప్పడం లేదు. నిత్యం 10 కి.మీ. నుంచి 20 కి.మీ. దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

పిల్లలపై భారం....



చదువుల కోసం తల్లిదండ్రులు పిల్లలను దూర ప్రాంతాలకు పంపుతుండటంతో అదనపు భారం పడుతోంది. నిత్యం ప్రయాణం చేస్తున్న పిల్లల ఆరోగ్య విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే వారి ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది. పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలి. ఇంటివద్ద హోం వర్క్ పూర్తి కాగానే వారు నిద్రించేలా చూసుకోవాలి. పాఠశాలల నుంచి రాగానే కొద్దిసేపు విశ్రాంతినిచ్చి వారికి నచ్చిన పనులు చేసుకోనివ్వాలి. విద్యార్థులు రోజుకు కనీసం 9 గంటలు పడుకోవాలి. దూర ప్రయాణంతో మానసికంగా, శారీరకంగా అలసిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

- డాక్టర్ మాతృ, వైద్యుడు

ఆరోగ్యానికి హానికరం...



దూర ప్రయాణం విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం. ఆంగ్ల మాధ్యమం పేరుతో విద్యార్థులను దూర ప్రాంతాలకు పంపడం సరి కాదు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నిరంతరం కష్టపడుతున్నారు. అయినా తల్లిదండ్రులు దూరంగా ఉన్నప్రైవేటు పాఠశాలలకు పంపుతూ ఒత్తిడికి గురిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మెరుగైన, నాణ్యమైన విద్య అందుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలి.

- అలుగుపల్లి పాపిరెడ్డి, టీపీయూఎస్ అధ్యక్షుడు

సూర్యాపేట జిల్లాలో..

సూర్యాపేట జిల్లాలో నూ తమ పిల్లలను పట్టణాల్లోని పాఠశాలలకు పంపుతూ ఇబ్బందులు పెడుతున్నరు. మట్టపల్లి నుంచి హుజూర్‌నగర్ 25 కిలోమీటర్లు, కోదాడ 40కిలోమీటర్లు, మంచ్యాతండా నుంచి మఠంపల్లి 16కిలోమీటర్లు, యాతవాకిళ్లనుంచి హుజూర్‌నగర్ 22కిలోమీటర్లు దూరం ఉంటుంది.

అంటే నిత్యం 20కిలోమీటర్లు వెళ్తూ ఒకరోజుల్లో 40 కిలోమీటర్ల ప్రయాణం చేస్తున్నారు. ఒక విద్యా సంవత్సరంలో 220నుంచి 250 వరకు ప్రైవేట్ పాఠశాలల పనిదినాలుంటాయి. అంటే సుమారుగా విద్యార్థి 220 పనిదినాలతో చూస్తే ఏడాధికి 8,800 కిలోమీటర్లు ప్రయాణం చేస్తున్నాడు. అదే విధంగా పదోతరగతి విద్యార్థులు ఆదివారాలు, సెలవుదినాల్లో అత్యధికంగా ప్రయాణాలు చేస్తుంటారు.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం....




చిన్నారులు నిత్యం పదుల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడంతో ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. అదే విధంగా చిన్నారులకు కొత్తకొత్త రోగాలు వచ్చే దుస్థితి. దీనికితోడు ఉదయం వేళలో ఆహారం తీసుకోకపోవడంతో పోషక విలువలు తగ్గుతాయి. నిత్యం ప్రయాణంలో దుమ్ము, దూళి, చేరి శ్వాససంబంధ సమస్యలు తలెత్తుతాయి. 5వ తరగతి వరకు సమీప పాఠశాలల్లో చిన్నారులను చేర్పించడం మంచిది.

- ఫిరోజ్, వైద్యాధికారి, (మఠంపల్లి)



ఉపాధిలో భేష్



పర్వేదుల గ్రామం

గ్రామాల్లో వలసలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఉపాధి హామీ పథకం పలువురికి చేయూతనందిస్తోంది. తీవ్ర వర్షాభావం, కరువు తాండవిస్తున్న పరిస్థితుల్లో ఉన్న పర్వేదుల గ్రామానికి వరంలా మారింది 2016-17 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోనే అత్యధిక పని దినాలు కల్పించిన, సగటు కూలీ పొందిన గ్రామంగా గుర్తించబడి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. పర్వేదుల గ్రామ పంచాయతీ పరిధిలో పర్వేదుల, సుద్దబావితండా, పాల్తీ తండా, తంగెళ్ల తండా, మర్రిపురి, పాత జయరాం తండా, కొత్త జయరాం తండాలున్నాయి. ఉపాధి హామీ పథకం అమలులో ముందుంటూ తోటి గ్రామాల వారికి ఆదర్శంగా నిలిచింది. ఈ గ్రామంపై ఆంధ్రజ్యోతి కథనం..

- పెద్దవూర

రాష్ట్రంలోనే పర్వేదుల ముందంజ

సగటు కూలి ఎక్కువగా పొందుతున్న గ్రామం

ఉపాధి పనికి వెళ్తున్న డ్వాక్రా గ్రూపు మహిళలు

గ్రామపంచాయతీ వివరాలు...

పంచాయలోని కుటుంబాల సంఖ్య 1322, పనులకు వెళ్లే కుటుంబాలు 892, మెత్తం జనాభా 3835, జాబ్ కార్డులున్నవా రు 2807, కూలీలు 1723, గ్రూపులు 122, చెల్లించిన కూలీ డబ్బు రూ.94 లక్షలు 35 వేలు(2016-17)

ఉపాధి హామీలో గ్రామంలో చేపట్టిన పనులు

2016-17 ఆర్థిక సంవత్సరంలో వాన నీటి సంరక్షణ పనులైన పాంపాండ్, డగౌట్‌పాండ్, గుట్టలకు ట్రంచ్ పనులు, పచ్చదనంకింద గట్లపై మొక్కల పెంపకం, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయ భూములకు రోడ్డు సౌకర్యం వంటి పనులు చేపట్టారు. 33 మంది రైతులు వ్యవసాయభూముల గట్లపై టేకు మెక్కలు నాటారు. 21 పంటకాలువల పరిధిలో ఉన్న రైతులు 219 ఎకరాలలో నిమ్మ, బత్తాయి, మామిడి, తోటలను సాగు చేశారు. గ్రామంలో 135వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. వ్యవసాయ భూములకు వెళ్ల డానికి రెండు చోట్ల రోడ్లు వేశారు. గ్రామంలో గత సంవత్సరం చేసిన కూలీలు కులాల వారిగా.. బీసీలు 183 కుటుంబాలు, ఎస్సీలు 100 కుటుంబాలు, ఎస్టీలు 523 కుటుంబాలు, ముస్లింమైనార్టీలు10కుటుంబాలు, ఇతరులు ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారు.

సరాసరి స్థాయిలో..

ఉపాధిహామీ పథకంలో రోజువారి కూలి రూ.190 ఉండగా రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా అత్యధిక సగటు కూలి సగటుకూలి రూ.178.97లు పొందిన గ్రామంగా పర్వేదుల గుర్తింపు పొందింది. 72 కుటుంబాలు 100రోజుల పనిని పూర్తి చేశాయి. 122 కుటుంబాలు 90 నుంచి 100 రోజులలోపు, 280 కుటుంబాలు 75 రోజులు, 406 కుటుంబాలు 55రోజుల పనులను పూర్తి చేశాయి. ఒక్కో కుటుంబం 75 సగటు పనిదినాలు పని చేసింది. గ్రామంలో ప్రతి కుటుంబం ఉపాధిలో పాల్గొంది. గ్రామంలో ఉన్న 122 గ్రూపులు ఉపాధి పనులకు వెళ్లాయి.



ఈ ఏడాదీ అదే స్ఫూర్తితో ..

2017-18 సంవత్సరంలో మూడు నెలల కాలంలో ఇప్పటివరకు 1495 మంది ఈజీఎస్‌లో పనిచేశారు. వీరికి రూ 75.30 లక్షల కూలీ డబ్బులు చెల్లించారు. 790 కుటుంబాలు పనిచేశాయి. వీరిలో ఇప్పటికే 62 కుటుంబాలు 100 రోజులు పనులను పూర్తిచేశారు.

వాన నీటి సంరక్షణ గుట్టల కింద నీటి జాలుకు అడ్డంగా గాతులు (ట్రెంచ్‌లు)తీస్తున్నారు. ఇప్పటికే 15 మంది రైతులు 37 ఎకరాల్లో పండ్ల తోటల పంపకానికి గుంతలు తీశారు. పండ్ల తోటల పెంపమూడో విడత హరితహారం కార్యక్రమంలో ఒకే ప్రాంతంలో 20వేల మొక్కలను నాటారు.

తెలంగాణ లాంచీల్లో విద్యార్థులకు రాయితీ

సమావేశాలకు అనువుగా తెలంగాణ లాంచీలు

నాగార్జునసాగర్: తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నుంచి నాగార్జున కొండకు రెండు ఏసీ లాంచీలను గత ఏడాది ఆగస్టు నుంచి నడుపుతున్నారు. పర్యాటకుల సౌకర్యార్థం రూ.3.50 కోట్ల వ్యయంతో తయారు చేయించిన ఈ లాంచీలను తాత్కాలిక లాంచీ స్టేషన్ డౌన్ పార్కు నుంచి కొండకు నడుపుతున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 1 గంటకు, పర్యాటకుల రాకను బట్టి రెండు ట్రిప్పులు అదనంగా నడుపుతున్నారు. లాంచీ టికెట్టు ధర జీఎస్టీ అమలులోకి రాక ముందు 5 నుంచి 12 సంవత్సరాల పిల్లలకు రూ.100, పెద్దలకు రూ.120లు ఉండేది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత 18 శాతం జీఎస్టీతో కలిపి పిల్లలకు రూ.118, పెద్దలకు రూ.142లు టిక్కెట్టు ధరలు పెరిగాయి. నాగార్జున సాగర్‌కు విజ్ఞాన, విహార యాత్రలకు వచ్చే విద్యార్థులకు ప్రత్యేకంగా పర్యాటకశాఖ 20శాతం రాయితీ ఇస్తోంది. నాగార్జునకొండకు వెళ్లే విద్యార్థులు రాయితీ ఇవ్వాలని కోరుతూ ప్రిన్సిపాల్ సంతకంతో లెటర్ ఇవ్వాల్సి ఉంటుంది. రెండు ఏసీలాంచీల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు. ఆర్డర్ల మేరకు పర్యాటకశాఖ తరపున భోజనవసతి కల్పిస్తున్నారు.



రాయితీని సద్వినియోగం చేసుకోవాలి...



పర్యాటక శాఖ ఇచ్చే రాయితీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. లాంచీల్లో సమావేశాలు, బర్త్ డే, మ్యారేజ్ డే పార్టీలు చేసుకోవచ్చు.

- నందికొండ సత్యం, లాంచీ స్టేషన్ మేనేజర్

వలసలకు వెళ్లే వాళ్లం...



గ్రామంలో కరువు, తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఆయకట్టు ప్రాంతానికి పనుల కొరకు వలస వెళ్లే వాళ్లం. అక్కడే నెల రోజుల పాటు పనిచేసి ఇంటి ఖర్చులకు కొంత సంపాదించుకుని వచ్చేవాళ్లం. ఈజీఎస్‌తో వలసలు పూర్తిగా తగ్గాయి.

- పులిమాల వెంకటమ్మ, ఉపాధి కూలి, పర్వేదుల

నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి



స్వచ్ఛభారత్ కింద పర్వేదుల గ్రామ పంచాయతీలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఉపాధిహామీ పథకంలో పనులు కావాలని గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. దీంతో వలసలు తగ్గాయి. గ్రామం చుట్టూ గుట్టలు అధికంగా ఉండటంతో వాన నీటి సంరక్షణ పనులు ఎక్కువగా చేపడుతున్నాం.

- కె. గోపాల్ రెడ్డి, ఏపీవో, పెద్దవూర

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
SVC సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR - 2.00PM	ASIAN - 10.40, 1.40,7.25PM	11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	ASIAN - 10.40, 4.30,10.25PM
ASIAN - 4.40PM	MULTIPLEX - 10.15PM	- 4.30,10.25
ASIAN - 1.40,7.30	GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM	- 12.10, 3.15,6.25,9.40
ASIAN RADHIKA - 7.40PM		

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికేల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి
70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కోంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	- వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemas అమీర్‌పేట్ - 1.40PM	ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45	
PVR ఎ/సి - 1.35,7.20,10.20	
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00	
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20	
PVR 10.30,2.20,4.30,7.35,10.45	
INOX ఎ/సి - 2.00,4.35,10.15	
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10	
Cinemax అమీర్‌పేట్ - 1.40,7.40	
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 7.40	
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20	
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00	
Cinépolis ఎ/సి - 1.30,10.20	
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20	
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00	
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15	
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20	
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50	
ASIAN - అత్తాపూర్ 1.30,10.20	
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30	
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30	
ASIAN శ్రీదేవి - హన్మకొండ	
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్	
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్	
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్	

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | **షెహన్ షా** - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemax ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

MULTIPLEX **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC **మహాలక్ష్మి** 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి	Cinépolis - కూకట్‌పల్లి
Cinemax - అమీర్‌పేట్	Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN **శ్రీదేవి** మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

యాదాద్రికి పోటెత్తిన భక్తులు



దర్శన క్యూలైన్లలో భక్తులు

- కిక్కిరిసిన క్యూలైన్లు, ఆలయ తిరువీధులు
- స్వామి దర్శనానికి మూడు గంటల సమయం
- ఆదాయం రూ. 16.85 లక్షలు
- ఘనంగా స్వాతి జన్మ నక్షత్ర వేడుకలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం ఆదివారం యాత్రాజనులు పోటెత్తారు. వారాంతపు సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు అధిక సంఖ్యలో ఇష్టదేవుడి దర్శనాల కోసం క్షేత్ర సందర్శనకు తరలివచ్చారు. దీంతో ఆలయం, ఆలయ తిరువీధులు, దర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్వామి ధర్మదర్శనాలలో సుమారు 3 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతపూజల్లో సుమారు 217 మంది భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ దృష్ట్యా వాహనాలను కొండపైకి అనుమతించలేదు.

ఘనంగా నిత్య పూజలు...

యాదాద్రీశుడికి ఆదివారం నిత్యపూజలు ఘనంగా జరిగాయి. సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు బాలాలయంలోని కవచమూర్తులకు ఆరాధనలు చేశారు. మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలు, తులసీ అర్చనలు చేపట్టిన పూజారులు హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు, శివాలయంలో పరమేశ్వరుడికి నిత్యారాధనలు స్మార్త సంప్రదాయ పద్ధతిలో జరిగాయి. స్వామికి హైదరాబాద్‌కు చెందిన నర్సింగరావు అనే భక్తుడు ఆదివారం సుమారు రూ.2లక్షల విలువ చేసే 5 వెండి కలశాలను బాలాలయ మండపంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, ఈవో గీతారెడ్డికి అందజేశారు.

స్వామి సేవలో అడిషనల్ కమిషనర్ జ్యోతి

స్వామిని దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్, ట్రిబ్యునల్ మెంబర్ జ్యోతి దర్శించుకున్నారు. ఆమె బాలాలయంలోని కవచమూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో అర్చకులు ఆమెకు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆమె ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, ఇంజనీర్ ఊడెపు వెంకటరామారావు, సిబ్బంది వేదాంతం శ్రీకాంత్ ఉన్నారు.

నిత్య ఆదాయం రూ.16.85 లక్షలు

స్వామికి ఆదివారం భక్తుల నుంచి రూ.16,85,688 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.137,844, ప్రత్యేక దర్శనాల ద్వారా 3,73,000, వ్రతపూజల ద్వారా 1,08,500, కల్యాణకట్ట ద్వారా 50,000, గదుల విచారణశాఖ ద్వారా 1,05,010, ప్రసాదాల విక్రయం ద్వారా 5,65,880, శాశ్వతపూజల ద్వారా రూ.8,232 వచ్చినట్టు తెలిపారు.



స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

స్వామిని దర్శించుకున్న ముస్లిం మహిళలు

స్వామిని ఆదివారం హైదరాబాద్ చార్మినార్‌కు చెందిన ముస్లిం మహిళలు ఫర్జానా, నాజీర్, కౌసర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనృసింహుడిని తాము ప్రతి ఏటా దర్శించకుంటామని తెలిపారు.

ఘనంగా స్వాతి జన్మ నక్షత్ర వేడుకలు

లక్ష్మీనృసింహుడి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరించుకొని ఆదివారం విశేష పూజలు కొనసాగాయి. వేకువజామునే ప్రధానాలయంలోని స్వయంభువులను ఆచార్యులు ఆస్థాన పరంగా ఆరాధించారు. బాలాయల కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. బాలాలయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 108 కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠా అలంకార మూర్తులను, ఉత్సవమూర్తులను 108 కలశాలతో, వేద మంత్రాలతో అభిషేకించి తులసి దళాలతో సహస్రనామార్చనలు జరిపారు. అదేవిధంగా అనుబంధ పాతగుట్ట ఆలయంలో స్వాతి జన్మ నక్షత్రపూజలు వైభవంగా నిర్వహించారు. స్వయంభువులకు అష్టోత్తర శత కలశాలతో అభిషేకపూజలు నిర్వహించి అర్చించారు.

చెట్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ప్రభుత్వవిప్ గొంగిడి

చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రిలో ఆదివారం ఔషధ, పూల మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చెట్లను కాపాడుకుంటే పర్యావరణాన్ని పరిరక్షించుకున్నట్లేనని అన్నారు. అంతకుముందు ఆమె బాలాలయంలోని కవచమూర్తులను దర్శించకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆమెకు అర్చకులు ఆయయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ మండపంలో అర్చకులు ఆమెకు స్వామి ఆశీస్సులు అందజేశారు. దేవస్థాన ఈవో గీత ఆమెకు స్వామి అభిషేకం లడ్డూ మహాప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట జడ్పీటీసీ కర్రె కమలమ్మ,సర్పంచ్ బూడిద స్వామి, టీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, కాటబత్తిని ఆంజనేయులు, నాయకులు ఉన్నారు.



స్వాతి నక్షత్రం సందర్భంగా కలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



వెండి కలశాలను అందజేస్తున్న భక్తుడు నర్సింగరావు



ప్రభుత్వవిప్ గొంగిడి సునీతకు స్వామి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో గీత

వివిధ రూపాల్లో వినాయకుడు

జిల్లా కేంద్రంలో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుల విగ్రహాలు, మండపాలు, ఆకట్టుకుంటున్నాయి.

● ఆంధ్రజ్యోతి - యాదాద్రి



భువనగిరి హౌసింగ్ బోర్డు కాలనీలో తిరుమల తిరుపతి దేవాలయ సెట్టింగ్‌లో గణనాథుడు



భువనగిరి అర్బన్ కాలనీలో థండర్స్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి తాత్కాలిక పురాతన సెట్టింగ్ ఏర్పాటు



ఓంకార్ థియేటర్ రోడ్డులో నెమలిపై గణేశుడు




కొండపైన ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహం వద్ద భక్తులు



ఎల్‌బీనగర్‌లోని విఘ్నేశ్వర్ యూత్ ఆధ్వర్యంలో విద్యుత్ వెలుగులో వినాయక మండపం





ఎల్‌బీనగర్‌లో జై భారత్ యూత్ ఆధ్వర్యంలో గణేశుడి తలపై శివలింగం, గోమాతను రక్షించాలని మండపం వద్ద ఏర్పాటు చేసిన గోవులు